# స్నేహఫలం

హేమలత వెంకటేశ్వరరావు




అది జూన్ నెల. అప్పుడే స్కూలు 10 గంటలు అయిందేమో బడిలోని గంట గణ గణ మని మ్రోగింది. పిల్లలందరు బిల బిల మంటూ ఎవరి క్లాసు రూమ్‌లోకి వాళ్లు వెళ్లుతున్నారు. క్రొత్తగా జాయిన్ అయిన పిల్లలు బిత్తర చూపులు చూసుకుంటూ ఎక్కడ కాళీ వుంటే అక్కడికి వెళ్లి కూర్చుంటున్నారు.

అది ఆరవ తరగతి. అప్పుడే క్లాసులోకి టీచర్ వచ్చింది. అటెండెన్సు రిజిస్టరు తెరచి ఒక్కొక్కళ్ల పేరు పిలిచి

అటెండన్సు వేసుకుంటుంది. అదే సమయంలో ఒక కుంటి అమ్మాయి చంకల్లో కర్రలతో మెల్లిగా నడుచుకుంటూవచ్చింది. ఆ అమ్మాయికి సుమారు 13 ఏళ్లుంటాయి. ఒక జడ వేసుకుంది. వేసుకున్న పరికిణీ జాకెట్టు అక్కడక్కడ చిరిగిపోయి వుంది. కాని చూడటానికి చాలా అమాయకురాలిలాగా వుంది. అందరివైపు ఒకసారి చూసింది అందరు తనకంటే చిన్నవాళ్లే అని గ్రహించి కొంచెము సిగ్గుపడి, మెల్లిగా కర్రల సహాయంతో నడుచుకుంటూ టీచర్ వద్దకు వెళ్లి తను క్రొత్తగా ఆ క్లాసులో జాయిన్ అయినట్లు ఒక రసీదు చూపించింది. టీచర్ ఆ కాగితం అందుకొని పేరు రిజిస్టరులో ఎక్కించుకొని తిరిగి కాగితం ఇచ్చివేస్తూ ఇక వెళ్లి కూర్చోమన్నట్లు తల వూపింది. ఆ అమ్మాయి చుట్టు చూసింది, ఎక్కడ ఖాళీ వుందా అని. చివరకు ఒకచోట ఖాళీ కనిపించగా అక్కడకి వెళ్లి కూర్చుంది. కర్రలు ఒక ప్రక్కగా పెట్టింది. తన ప్రక్కనున్న అమ్మాయిని చూసింది. రెండు జడలు వేసుకొని పైకి కట్టింది. రెడీమేడ్ గౌను వేసుకుంది. అవతల ప్రక్క అమ్మాయితో చుక్కలు కలిపే ఆట ఆడుతూ ఇటుప్రక్కకి తిరిగి కుంటి అమ్మాయితో

'నీ పేరేమిటి?' అని అడిగింది.

అప్పుడా కుంటి అమ్మాయి 'నా పేరు విజయ. మరి నీ పేరు?' అని అడిగింది.

'నా పేరు అనురాధ' అంది పది ఏళ్ల అనురాధ గుండ్రటి కళ్లు త్రిప్పుతూ.

ఇలా విజయకి, అనురాధకి మాటలు కలిసేయి.

అప్పుడప్పుడే బడులు తెరిచేరు కాబట్టి ఇంకా క్రొత్త పుస్తకాలు రాలేదు. టీచర్‌లు అటెండన్సు తీసేసుకొని వారి పనేదో వారు చూసుకుంటున్నారు. పిల్లలు కూడా నిశ్శబ్దంగా కూర్చుని మాట్లాడుకోవడమో, ఆడుకోవడమో చేస్తున్నారు. మధ్యాహ్నం లంచ్ అవర్ అయింది. అందరు లేచారు. విజయ కూడా మెల్లిగా లేచి కర్రలందుకొని తెచ్చిన నోట్‌బుక్ చేతో పట్టుకొంది. అప్పటికే కొంత మంది క్లాసురూమ్ విడిచి వెళ్లిపోయేరు అనురాధ కూడా ఇందాక తన ప్రక్కన కూర్చున్న అమ్మాయితో క్లాసు రూమ్ దాటపోతూ ఒక్కసారి వెనక్కి తిరిగి విజయకేసి చూసి 'మేము అన్నం తినటానికి వెళ్లుతున్నాము నీవు కూడా వస్తావా?' అని అడిగింది. అప్పుడు విజయ—

'నేను తెచ్చుకోలేదు' అంది. వెంటనే అనురాధ 'మేము పెడతాము రా. తిందువుగాని.' అంది. 'ఊహు. రేపట్నుంచి తెచ్చుకుంటాను. అప్పుడు ముగ్గురం కలిసి తిందాము.' అంది విజయ. 'నువ్వు రాకపోతే ఊరుకోను. నువ్వు వచ్చి తినాల్సిందే.' అంది అనురాధ విజయ దగ్గరికి వచ్చి చెయ్యి పట్టుకొని. ఇక తప్పదన్నట్లుగా విజయ వాళ్లతో బయలుదేరింది. క్లాసు రూమ్ దాటిం తర్వాత 'దీని పేరు చెప్పటం మరచిపోయాను. దీని పేరు 'వనజ' అంది' అనురాధ తన ప్రక్కనున్న అమ్మాయిని చూపిస్తూ. వనజ ఒక్కసారి విజయ వైపు చూసి కళ్లు త్రిప్పేసుకుంది.

ముగ్గురు కలిసి నీడగా వున్న ఒక చెట్టు క్రింద కూర్చున్నారు. అంతలో ఒక కుర్రాడు వచ్చి చిన్న స్టీలు కేరియర్ తెచ్చి అనురాధ కిచ్చాడు. అనురాధ టిఫిను మూతలో కొంచెము కూర అన్నము.కొంచెము మజ్జిగ అన్నము పెట్టి విజయ ముందుకు తోసింది తినమన్నట్లు. విజయ మొహమాట పడతానే తినటము మొదలు పెట్టింది. వనజ ఇదేమి గమనించనట్లు ఎటో చూస్తూ తింటుంది.

ఆ మధ్యాహ్నం గడచిపోయి సాయంత్రము అయ్యింది. గంట కొట్టగానే ఎవరిళ్లకు వాళ్లు వెళ్లిపోయేరు.

* * *

ఇంటి గుమ్మంలో అడుగుపెట్టగానే విజయకి తన అత్తయ్య సత్యవతి అంటున్న మాటలు వినిపించేయి. 'ఈ కుంటిదానికి చదువు కావల్సి వచ్చింది. ఏలాగు తిండి పెడుతున్నాము కదా! దీని చదువుకి కూడా డబ్బు పెట్టాలి. ఇక్కడేమైనా డబ్బు మూలుగుతున్నది కాబోలు. ఇంట్లోనే ఉండి కూర్చోని ఏదొక పని చేసుకుంటూ ఉండకూడదూ. అయినా బడి 4 గంటలకే విడిచిపెడ్తారు. ఇంకా ఇంటికి ఊడిపడకుండా ఎక్కడ ఏడుస్తుందో' అని ఒక్కసారి బయటకు రాబోయి అక్కడే తల వంచుకొని నించొనివున్న విజయను చూసి 'రావే ఇంకా అక్కడే నిలబడ్డావేం. కొత్త పెళ్లికూతురి కిచ్చినట్లు నీకూ ఎదురు హారతి ఇచ్చి లోపలకి తీసుకురావాలా. త్వరగా పిల్లలను తయారుచెయ్యి. వాళ్లు బయటికి వెళ్లి ఆడుకుంటామంటున్నారు.' అని అనేసరికి గుడ్ల నీరు క్రుక్కుకుంటూ మొదటిరోజే మొదలైనాయి ఆశీర్వచనాలు. ఇకముందు ఎలా వుంటుందో అని అనుకుంటూ లోపలికి వచ్చివేసింది. టైము చూసింది. ఎక్కువేమీ కాలేదు. నాలుగున్నర అయింది అంతే. అంతదూరం వుంది బడి. మెల్లిగా కుంటు కుంటూ వచ్చేసరికి అర్ధగంటైంది.

వంటింట్లోకి తొంగిచూసింది. తల్లి కనిపించలేదు. కాయకూరలు తేటానికి వెళ్లిందేమో అనుకొని వూరుకుంది. అంతలో తల్లి వచ్చి కూతురువైపు ఒకసారి చూసి 'ఏమ్మా! ఇప్పుడే వచ్చేవా?' అని కూతురు తల నిమరసాగింది. విజయ సంతోషంగా ఆరోజు జరిగిన సంగతులన్నీ చెప్పింది. అనురాధ ఎంత చలాకీగా వుండేది, వనజ ఎంత ముభావంగా ఉండేది, వారు వేసుకున్నబట్టలు గురించి కూడా చెప్పింది. అప్పుడు వాళ్లఅమ్మ రుక్మిణి 'చూడమ్మా నీవు చాలా జాగ్రత్తగ వుండి ఎవ్వరిచేత మాటపడకుండా మామయ్యకి మంచిపేరు తేవాలి.' అని తల్లి బోధించింది.

విజయ ఆలోచిస్తూ కూర్చొంది. అనురాధ మంచి పిల్లలాగే కనిపిస్తుంది. కాని వనజను చూస్తే కొంచెము గడుసు పిల్లలాగె కనిపిస్తుంది. అంతలో సత్యవతి వచ్చి 'ఇంకా ఇక్కడేమి చేస్తున్నావే పిల్లలకు తలదువ్వి ముఖంకడిగి వాళ్లని తయారు చెయ్యమని చెప్పలేదా?' అని కసిరింది. అప్పుడు ఉలిక్కిపడి ఒక కర్రతో నడచివెళ్లి 4 ఏళ్ల రాధని 5 ఏళ్ల రవిని తయారు చేయటంలో మునిగిపోయింది. ఇంట్లో ఉన్నప్పుడే ఒకకర్ర వాడుతుంది. బయటకి వెళ్లితే త్వరగా నడవటానికి రెండు కర్రలు ఉపయోగిస్తుంది.

ఆరోజు అత్తయ్యే పిల్లలను తీసుకొని షికారుకి వెళ్లిపోయింది. ఇష్టముంటే అత్తయ్యే తీసుకొని వెళ్లుతుంది పిల్లలను. లేకపోతే తన నేంటలో కూర్చోని ఆడించమంటుంది. ఆ పిల్లలు ఎంత విసిరి

స్త్రీతో తనకి బాగా తెలుసు. ఒక్కొక్క సారి కొట్టబోతుంది కూడా. అత్తయ్య చూస్తే తనని బ్రతకనీయదు అని తెలిసి ఊరుకుంటుంది.

రోజూ తనకదే పని. ప్రొద్దుట లేచింది మొదలు పిల్లలకు మొహాలుకడిగి వాళ్ళ టిఫిన్ కాఫీలు ముగించిన తర్వాత స్నానాలు చేయించటము భోజనాలు అయిన తర్వాత వాళ్ళని నిద్రపుచ్చటము. ఒక్కొక్కసారి తలప్రాణం తోకకు వస్తుంది. అమ్మకేమో ఏదో పనితో సరిపోతుంది. ప్రొద్దుటే లేచి అంట్లు తోమటము కాఫీ టిఫినుతో సహా వంట ముగించిన తర్వాత బట్టలు ఉతికి, అందరు తిన్నతరువాత తను ఇంత తిని సద్దుము వాల్చి లేచేసరికి సాయంత్ర మవుతుంది. ఒక్కొక్కసారి మామయ్య రెండుమూడు గంటలకి భోజనముకు వస్తే ఆరోజు నడుము వాల్చటము కూడా ఉండదు. సాయంత్రము మళ్ళీ మామూలే. సాయంత్రమైతే తోటపని కూడా ఉంటుంది. తన తండ్రి వరంధామయ్య చనిపోయిన తర్వాత రోజులు గడవక రుక్మిణి విజయ కలిసి ఈ ఇంటికి వచ్చేరు, ఆ మాత్రం ఆదరించరా అని. పాపం మామయ్య మంచివాడే కాని ఏమి లాభం అత్తయ్యచేతిలో కీలుబొమ్మ. అటు అత్తయ్యని ఏమి అనలేడు, ఇటు మా కష్టములు చూడలేడు. తను తల్లి రుక్మిణి ఈ ఇంటికి రాగానే పని

# స్నేహఫలం

మనిషిని, వంటమనిషిని మానిపించేసింది. అత్తయ్య ఎప్పుడూ ఏదో అల్లుకుంటూనో లేక ఏదైనా పుస్తకముచదువుతూనే గది దాటి బయటకు రాదు. ఇక ఇంటిపని అంతా తను, అమ్మ చేయవలసిందే. మొదట్లో తను తల్లికి వంటలోను, తోటపనిలోను విలాగో కుంటుక్తూనే సహాయపడింది. కాని ఒకరోజు తోటలో జారిపడితే తనతల్లి రుక్మిణి అన్నమాట గుర్తుకొచ్చాయి 'అమ్మా, విజయ, ఇంత పని చేస్తున్నదాన్ని ఈమాత్రం చెట్లకు నీళ్ళు పొయ్యలేనా కాని నీవమాత్రం నాకు సహాయపడూ ఉన్న ఒక్కకాలు కూడా పోగొట్టుకోకమ్మా. అది నేను భరించ లేను తల్లి' అప్పటినుంచి తను ఆ పని మానేసింది. తనకి చిన్నప్పటినుంచి చదవాలంటే చాలా ఆశగా ఉండేది. అందుకే పట్టుబట్టి మామయ్యకి అమ్మతో చెప్పించింది. 3 ఏళ్ళక్రితం తను ఊళ్ళో చదువుతూ మధ్యలో మానేసింది. అప్పుడు 6 వతరగతి చదివేది. ఇప్పుడూ అదే క్లాసులో చేరింది. పాపం మామయ్య ఎలాగైతేనేం తనని స్కూలులో చేర్పించేడు. అంతే చాలు కష్టపడి చదవాలి, అనుకుంటూ ఆరోజు గడిపివేసింది.

*　　*　　*

ఒకరోజు బడిలో

ఆఖరి పీరియడ్ ఆటలు. అందరు ఎవరికిష్టము వచ్చిన ఆటలు వాళ్ళు ఆడుతున్నారు కాని విజయ పాపం ఆడలేదుగా అందుకని ఒక మూల కూర్చొని వాళ్ళ ఆటలు చూస్తున్నది. అంతలో అనురాధ పరిగెత్తుకుంటూ వచ్చి విజయ ప్రక్కన కూర్చుంది. విజయ ఆశ్చర్యంగా అనురాధ ముఖంలోకిచూచింది అనురాధ అదిగ్రహించి 'నీవు ఒక్కదానివి ఇక్కడ కూర్చొనివుంటే చూచి వచ్చేసేను.' విజయ ప్రేమగా అనురాధ ముఖంలోకి చూచింది. అనురాధ కొంచెము దూరంవెళ్ళి ఐదురాళ్ళు ఒకే సైజులో వున్నవి తెచ్చి 'మనం గచ్చకాయలు ఆడుదాము' అంది. విజయ సరేనని ఆడటము మొదలుపెట్టింది. ఇద్దరు కొంచెముసేపు గచ్చకాయలు ఆడేరు. కొంచెముసేపు కథలు చెప్పుకున్నారు. మధ్యలో ఒకసారి వనజ వచ్చి అనురాధని ఆడదాము రమ్మని పిలవగా 'ఉహూ నేను ఇక్కడ కూర్చొని ఆడుతాను' అని అనురాధ సమాధానమిచ్చింది. వనజ కోపంగా వెళ్ళిపోయింది. ఇలా వారిద్దరు చాల దగ్గరయ్యేరు.

*　　*　　*

ఒకనెల గడచిపోయింది.

ఒకరోజు బడి వదిలిపెట్టగానే అనురాధ విజయవద్దకువచ్చి విజయని 'విజయా ఒకసారి నీ సైన్సు పుస్తకము ఇస్తావా? నిన్న టీచర్ ఇచ్చిన ప్రశ్నకు సమాధానం ఎలా రాయాలో నాకు తెలియటము లేదు. నేను రాసుకోగానే తెచ్చి ఇచ్చేస్తాను'అంది. విజయ సంతోషంగా తన పుస్తకము అనురాధకి ఇచ్చింది.

అనురాధ 'కారు వస్తుంది కారులో దిగపెట్టుతాను మీ ఇంటి దగ్గర' అని విజయతో అంటే విజయ ఒప్పుకోలేదు. అత్తయ్య ఆలస్యం ఐతే కోప్పడుతుందని త్వరగా వెళ్ళిపోయింది. కొంచెము సేపట్లో కారురాగా అనురాధకూడా వెళ్ళిపోయింది కారులో.

ఆరోజు అనురాధ ఇంటికి వెళ్ళిం తర్వాత కాఫీ టిఫిన్‌చేసి పుస్తకాలు తీసుకొని కూర్చుంది. అనురాధ విజయ పుస్తకంలోనుంచి తను వ్రాసుకోవలసిన సమాధానంకోసరం వెతుకుతుండగా ఒక పేజీలో

ఏదో కాగితం కనపడగా తీసి ఆశ్చర్యంగా చూసింది.

ఆకాగితంమీద ఇద్దరు చిన్నపిల్లలు ఇసుకలో ఆడుతున్నట్లు, చుట్టు చక్కని లతగీయబడివుంది. విజయ ఎంత చక్కగా వేసిందీ బొమ్మ. తనకిన్ని రోజులనుంచి తెలియనే తెలీదు విజయ ఇంత చక్కగ బొమ్మలు వేస్తుందని మర్నాడు తప్పకుండా అడగాలని అనుకుంది.

*　　*　　*

మర్నాడు పుస్తకం ఇచ్చివేస్తూ 'విజయ ఎంత చక్కగా బొమ్మగీసేవు. ఆ ఇద్దరు చిన్నపిల్లలు ఎంత చక్కగా వున్నారు' అంది అనురాధ విజయతో. విజయ ఆలోచించింది. తనెప్పుడు ఆ బొమ్మ గీసేనా అని. అప్పుడు గుర్తుకి వచ్చింది. ఆరోజు అత్తయ్య పిల్లలను తోటలో ఆడిస్తున్నప్పుడు ఏమి తోచక వేసింది. ఇంతకు ముందుకూడా ఊర్లో వున్నప్పుడు తను ఈ ఊరు రాకముందు, చదువు మానేసిన తర్వాత ఇంట్లో కూర్చొని ఏమితోచక చిన్న చిన్న బొమ్మలు, పొలాలగట్టుమీద పశువులు మేస్తున్నట్లు, చెట్టుమీద గూటిలో చిన్న చిన్న కాకిపిల్లలు తొంగి చూస్తున్నట్లు, సూర్యోదయం, అవి ఇంకా ఎన్నెన్నో వేసింది.

'నాకు కృష్ణుడు అంటే ఎంతో ఇష్టము ఒక చిన్న కృష్ణుడు మురళి వాయిస్తున్నట్టు బొమ్మగీసి ఇయ్యవూ అని అనురాధ అడగగా విజయ ఈ లోకంలోకి వచ్చి 'సరే అలాగే గీసి ఇస్తాను' అంది.

*　　*　　*

ఇలాగే ఇంకో రెండునెలలు గడిచేయి. 3 నెలల పరీక్షలు దగ్గరగా వస్తున్నాయి. ఇప్పుడు విజయ అనురాధ, ఎంత స్నేహం అయ్యేరంటే బళ్లో ఉన్నంతసేపు ఒకరిని విడిచి ఒకరు వుండరు ఎప్పుడూ ఇద్దరూ కలిసి తిరుగుతూ వుంటారు. కాని వనజమాత్రం వీళ్లతో కలవలేకపోయింది. అవసరము ఉంటే మాట్లాడుతుంది. లేకపోతే దూర దూరంగా ఉంటుంది.

ఆరోజు లెక్కల పీరియడ్‌లో టీచర్ పిల్లలని హోమ్‌వర్కు చూపించమంది కొంతమంది చూపించేరు. చూపించని వాళ్ళని లేచి నిలబడమంది. నిలబడిన



కారిలో అనురాధకూడా వుంది. విజయ అనురాధవైపు చూచి—

'హోమ్‌వర్కు చేసేనన్నావుకదా! మరెందుకు చూపించలేదు' అంది.

'చేసేను కాని ఆపుస్తకము ఇప్పుడు కనిపించటములేదు. చూపించని వాళ్ళ టీచర్ నిలబడమన్నారుకదా! అని నిలబడ్డాను' అంది అనురాధ ఏడుపుముఖంతో.

అనురాధ సరిగ్గా చూసిందో లేదోనని విజయ అనురాధ పుస్తకాలు ఒక్కొక్కటి తీసి చూసింది. అన్ని వున్నాయి కాని లెక్కల హోమ్‌వర్కు పుస్తకం కనబడలేదు విజయకికూడా.

టీచర్ నిలబడివున్న వారందరిని చూపించనందుకు కారణాలు అడుగుతూ బెత్తంతో చేతులమీద కొడుతూవస్తుంది. సరిగ్గా అనురాధవద్దకు టీచర్‌రాగానే అనురాధ ఇలా చెప్పింది. 'టీచర్ నేను హోమ్‌వర్కు చేసేను. పుస్తకంకూడా తెచ్చేను. కాని ఆపుస్తకం ఇప్పుడు వెదికితే కనిపించటము లేదండి. ఎప్పుడు పోయిందో ఏమో!' అంది.

టీచర్ మండిపడి 'అందరు ఇలాంటి కారణాలే చెప్పి తప్పించుకుంటూ వుంటారు హోమ్‌వర్కు చేయుటము బద్ధకమువేసి.' అని అందరిని కొట్టినట్లే అనురాధని

# స్నేహఫలం

కూడా చేతులమీద రెండు దెబ్బలు వేసి మూడవ దెబ్బ కొట్టబోతుండగా ఒక్కసారి ప్రక్కనే కూర్చొన్న విజయ ఇక చూడలేక బెంచ్‌ని పట్టుకొని మెల్లిగా లేస్తూ అనురాధని కొట్టకుండా తన చేతులు అడ్డము పెట్టి—

'టీచర్ అనురాధ అన్నది నిజమేనండి నేను ప్రొద్దుటే అడిగితే హోమ్‌వర్కు చేసేనని చెప్పింది. పుస్తకము కూడా చూపించింది. ఇక కొట్టకండి' అంది. టీచర్ కొట్టే మూడవ దెబ్బ అనురాధకి తగలకుండా తను చెయ్యి అడ్డం పెట్టడంతో తన చేతికి తగిలి చుర్రుమంది. అబ్బా ఒక్క దెబ్బకే ఇంత బాధగా వుంటే మూడేసి దెబ్బలు తిన్నవాళ్ళకి ఎంత బాధగా వుందో అనుకుంటూ అనురాధ ముఖంలోకి చూసింది. అను కళ్ళనుండి నీళ్ళు కారుతున్నాయి. విజయ అది చూడలేక కళ్ళు తిప్పేసుకుంది. మొట్ట మొదటిసారిగా ఆ టీచర్‌మీద విజయకి ఎంతైన కోపము వచ్చింది. కాని ఏం చేస్తుంది.

ఆ రోజు బడి వదిలిపెట్టేంత వరకు ఎవ్వరు ఏమి మాట్లాడకుండానే విడిపోయేరు.

రెండు రోజుల తర్వాత మూడవ రోజు బడి వదిలిపెట్టగానే అనురాధ విజయతో 'విజయ రేపు ఆదివారం కదా! రేపే నా పుట్టినరోజు. నీవు తప్పకుండా 5 గంటలకు మా ఇంటికి రా.' అంది వాళ్ళ ఇల్లు విజయకి తెలుసునో లేదో అనైన ఆలోచించకుండా. విజయకూడా పరధ్యానంగా వస్తానని చెప్పింది, ఒకవేళ అత్తయ్య వెళ్ళమంటేనే వస్తానని చెప్పింది.

అనురాధకి ఏమి ప్రెజెంటేషను ఇవ్వాలా అని ఆలోచించుకుంటూ ఇంటికి బయలుదేరింది. అప్పుడు సడన్‌గా ఒకసారి అనురాధ తనని కృష్ణుడు బొమ్మ వేసి ఇమ్మన్నట్లు గుర్తుకు వచ్చింది. కృష్ణుడు బొమ్మ ఇంతకుముందే వేసింది. కాని ఎప్పటికప్పుడు ఇద్దామనుకుంటూనే మరచిపోయింది. పోనీ సమయానికి ఉపయోగపడింది. ఆ చిత్రమే అనురాధ పుట్టిన రోజుకి ప్రెజెంటేషనుగా ఇవ్వదలచింది.

పరీక్షలు దగ్గరకి వస్తున్నాయిగా ఇప్పటినుంచే కష్టపడి చదవాలి అనుకుంటూ పుస్తకాలు తెరిచింది. ఒక్కొక్క పుస్తకము తెరచి ఏది ముందు చదవాలా అని అనుకుంటూ వుండగా హఠాత్తుగా ఒక పుస్తకము మీద విజయచూపు నిలచిపోయింది. ఆ పుస్తకము తనది కాదని చూడగానే పసిగట్టింది. లోపలిపేజీ తెరచి పేరు చూసింది. 'అనురాధ' పేరువుంది. లెక్కల హోమ్‌వర్కు పుస్తకము అని కూడా వుంది. ఆరోజు పోయిన పుస్తకము ఈరోజు తన పుస్తకాలలో ఎలా కలిసిందా? అని అనుకుంది. ఎవరు పెట్టి ఉండవచ్చు. ఎవరు పెడితే ఏం తన పుస్తకాలలో కలిసింది. ఇప్పుడే అనురాధకి ఇచ్చివేస్తే మంచిది. టీచర్ క్రొత్త పుస్తకంకొని తిరిగి ఎక్కించమని చెప్పేసరికి ఈపాటికి అనురాధ సగం పూర్తి చేసి ఉండవచ్చు. ఒకవేళ ఇప్పుడు తను ఈ పుస్తకము అనురాధకిచ్చివేస్తే తనే తీసేనని అనూకి అనుమానం రాదుకదా! అనికూడా ఆలోచించేసరికి విజయకి చాలా భయం వేసింది. వారిద్దరి మధ్య స్నేహం విడిపోతుందేమోనని పోనీ మర్నాడు వెళ్ళి ఏమి ఎరగనట్లు అనురాధ లేనప్పుడు దాని పుస్తకాలలో పెట్టేస్తే ఎవ్వరు



చూడకుండా అని తనుకుంది. కాని విజయ మనస్సు ఒప్పుకోలేదు. ఏమైతే అది ఐంది ఇప్పుడే ఇచ్చేయటం మంచిది. తను తీయనప్పుడు తనకెందుకు భయం అనుకుంటూ లోపలికి తొంగిచూసింది. అత్తయ్య షికారునుంచి వచ్చిందేమోనని అత్తయ్య కనిపించలేదు. ఇదే మంచి సమయం తిరిగి అత్తయ్య వచ్చేవేళకి వచ్చేయవచ్చు అనుకుంటూ పుస్తకం తీసుకొని బయలుదేరింది.

కాస్త దూరం వెళ్లేక అప్పుడు గుర్తుకి వచ్చింది. తనెప్పుడు అనూ వాళ్ళింటికివెళ్ళలేదు. ఎన్నోసార్లు రమ్మంది తనను. కాని తనే అత్తయ్యకి భయపడి వెళ్ళలేదు. కాని ఒకప్పుడు వాళ్ళ ఇల్లు ఎక్కడవుందో చెప్పినట్లు గుర్తుకి వచ్చింది, పార్కుప్రక్కన పెద్ద బంగాళా అని, బయట 'డాక్టరు గిరిధర్' అని బోర్డు కూడా వుంటుందని చెప్పింది. దాని ప్రకారము ఇల్లు త్వరగానే కనుక్కుంది. మెల్లిగా కుంటూకుంటూ గేట్ తీసుకొని లోపలికి అడుగుపెట్టింది.

బయట గుమ్మందగ్గర ఒక కుక్క కట్టివేయబడివుంది. అది విజయను చూడగానే మొరగటం మొదలుపెట్టింది. లోపలికి వెళ్ళనా వద్దా అని సంశయిస్తూ అక్కడే నిలబడిపోయింది. కుక్క మొరగటం విని అనురాధతల్లి సీత బయటకి తొంగిచూచింది.

'నేను అనురాధకోసం వచ్చేను. ఒకసారి పిలుస్తారా' అంది విజయ ఎంతో మర్యాదగా.

అనురాధ వాళ్ళమ్మ సీత ఆశ్చర్యంగా విజయవైపు ఒకసారి చూచి 'అమ్మా అనూ ఇలారా ఒకమాటు. నీకోసం ఎవరో వచ్చేరు' అని లోపలికి కేకేసింది.

'నాకోసం ఎవరు వచ్చారబ్బా?' అనుకుంటూ ఒకసారి బయటికివచ్చి 'హో విజయా నువ్వా లోపలికి రా' అని వాళ్ళమ్మను ఉద్దేశించి 'అమ్మా! నేనెప్పుడు విజయగురించి చెప్తూవుంటాను కదమ్మా. ఈ అమ్మాయే విజయ' అంది.

అవును అనురాధ ఎప్పుడూ విజయ గురించే చెప్తూవుంటుంది. కొంతమంది కొంటె పిల్లలు విజయని మాటిపోటి మాటలు అనడము, విజయని ఏడిపించటముకోసం ఆపిల్లలు విజయ పుస్తకము లేక పెన్సిలు తీసుకొని పరుగెత్తడం అవి తీసుకోటముకోసం విజయ వాళ్ళ వెంట త్వరగా కర్రలతోటి నడుస్తూంటే ఆపిల్లలు చూచి నవ్వడం, ఇంకా ఇలాగే ఎన్నో చెప్పింది. ఇవన్ని ఆలోచించేసరికి సీతకి విజయమీద ఎక్కడలేని జాలి పుట్టుకొచ్చింది.

అంతలో అనురాధ విజయని లోపలికి తీసుకెళ్లి కూర్చోబెట్టింది. అప్పుడు విజయ పుస్తకము అనురాధకు ఇచ్చివేస్తూ [illegible] నీ పుస్తకం నా దగ్గరకు [illegible] వచ్చిందో తెలీదు. చదువుదామని పుస్తకాలు తెరిచేసరికి నీ పుస్తకం కనబడింది. వెంటనే నీకు ఇచ్చివేద్దామని వచ్చాను. నన్ను నమ్ము. నీ పుస్తకం నేను తియ్యలేదు. ఒకవేళ నేను తీసివుంటే ఆరోజు టీచర్ నిన్ను కొట్టే దెబ్బలకి చూసి అయినా ఇచ్చివేసేదాన్ని. అనూ, నన్ను నమ్ము. నేను తియ్యలేదు' అని కళ్లలో నీళ్లు తెచ్చుకుంది విజయ.

అనురాధకి జ్ఞాపకం వచ్చింది. ఆరోజు



కొత్త మేజోళ్ల ఫాషన్లు. (యు. పి. ఎస్—డాడ్ ఫోటో)

సరిగ్గా లంచ్ అవర్ అయిపోయాక బయటనుంచి క్లాసురూమ్‌లోకి తను ఎంటర్ అవుతుంటే వనజ అప్పుడే విజయ పుస్తకాలదగ్గర నిలబడి ఏదో చేస్తుంది. తనని చూడగానే గాభరాగా అక్కడనుంచి వెళ్ళిపోయింది. అప్పుడే ఈ పుస్తకం తన పుస్తకాలు అనుకొని విజయ పుస్తకాలలో పెట్టివేసింది కాబోలు. వనజ వారానికి రెండు మూడు రోజులు బడికే రాదు. పరీక్షలు దగ్గరకు వస్తున్నాయికదా! అందుకని నా పుస్తకం చాలా అవసరమువచ్చింది. అడిగితే ఇస్తానో ఇయ్యనో అనుకొని ఇలా దొంగతనంగా తీసుకొని దొంగతనంగా తిరిగి పుస్తకాలలో పెట్టేసింది. పొరపాటున విజయ పుస్తకాలలో పెట్టేసింది. పాపం విజయ ఎంత బాధపడ్తుంది. తన కెప్పుడూ విజయమీద అనుమానంలేదు—అనుకుంటూ విజయని ఎలాగో ఓదార్చింది.

అంతలో సీత టిఫిన్‌ప్లేట్లు రెండు తీసుకొనివచ్చి ఒకటి అనురాధకి ఒకటి విజయకి ఇచ్చి 'తినమ్మా విజయా' అని అక్కడేవున్న సోఫాలో కూర్చుంది.

కొంచెముసేపైన తర్వాత సీత 'విజయా పరీక్షలు దగ్గరికి వస్తున్నాయి కదా బాగా చదువుతున్నావా?' అని కాలు గురించికూడా అడిగింది. అప్పుడు విజయ 'కాలుకు కురుపు వేసిందండి. అది ఎన్ని మందులువాడినా తగ్గక రోజురోజుకి ప్రాకి పోతుంటే అప్పుడు డాక్టర్లు కాలు తీసేస్తే కాని కుదరదు అని చెప్పేరండి. అమ్మ నాన్నగారు ఒప్పుకున్నారు. లేక పోతే పిల్ల ప్రాణానికి అపాయము అన్నారు డాక్టర్లు. అలా కాలు —కాలు వరకు తీసేయబడింది' అని చెప్పింది విజయ. తిరిగి సీత వాళ్ళమ్మ నాన్న గురించి అడుగగా నాన్న తన కాలు తీసేసిన కొన్నిరోజులకే చనిపోయేరని ఉన్న డబ్బంతా తన కాలుకే ఖర్చుపెట్టడంచేత ఇక డబ్బులేక తనూ వాళ్ళమ్మ కలిసి మామయ్య ఇంటికి వచ్చేసినట్లు అక్కడ అత్తయ్య తమని ఎంత కష్టపెడ్తుందో అంతా సీతకి చెప్పింది విజయ.

విజయ ఇంటికి వెళ్ళటానికి లేచి నిలబడితే 'రేపు మా అనూరాధ పుట్టిన రోజు నీవు తప్పక రావాలి' అని సీత చెప్పింది. అనురాధ కూడా మరీ మరీ రమ్మని చెప్పింది. సరేనని తల వూపి ఇంటికి వచ్చేసింది.

* * *

మర్నాడు ఆదివారం ఉదయంనుంచే వర్షం ప్రారంభమైంది. ఆ రోజు సాయంత్రము విజయ అత్తయ్యని అడగగా వెళ్ళమంది. మొదటిసారిగా అత్తయ్య ఎంత మంచిది అనుకుంది. వంట గదిలోకి వెళ్ళి తల్లి అనుమతి తీసుకొని తను అనూకి ఇయ్యవలసిన 'కృష్ణుడి చిత్రము' చేతో పట్టుకొని ఆ ముసురులోనే మెల్లగా కర్రల సహాయంతో నడుస్తూ వస్తుంది. పెద్ద వర్షం పడకపోయినా చిన్న చిన్న చినుకులు పడుతున్నాయి.

'తను గీసిన చిత్రము చూచి అనూ ఎంత ఆనందిస్తుందో' అని ఆలోచించుకుంటూ బురదలో కాలువేసింది. ఒక్కసారిగా జారి ప్రక్కకు పడిపోయింది. ఒక కారు తనకు దగ్గరగా స్పీడ్‌గా వస్తుందని తెలుసు. తర్వాత ఏమైందో తెలీదు.

* * *

అక్కడ అనూరాధ ఎదురు చూస్తూ వుంది. తను పిల్చింది ఒక్క విజయనే. ఆ ఒక్క విజయ కూడా రాలేదు. నాన్న గారు వాడా త్వరగానే వచ్చేస్తానన్నారు కాని ఇంకా ఎందుకో రాలేదు. ఇలా ఇద్దరి గురించి ఎదురు చూస్తూ వుంది.

తను మొదటిసారిగా కుట్టించుకున్న పట్టు పరికిణీ జాకెట్టు విజయకి చూపాలని ఎంతో ఆతృత పడుతుంది. తను ఎదురు చూస్తున్న కొలది విజయ ఆలస్యం చేస్తున్నందుకు అనూరాధకి విజయ మీద చాలాకోపం వచ్చింది.

అంతలో వాళ్ళ నాన్నగారు వచ్చినట్లు కారు హారన్ వినిపించగానే అనూరాధ లంగా పైకి పట్టుకొని పరిగెత్తుకొని ఎదురు వెళ్ళింది ఎంతో సంతోషంగా. కాని డాక్టరు గిరిధర్ ముభావంగా కారు దిగి లోపలికి వెళ్ళిపోవడంతో అనూరాధకి చాలా బాధ అనిపించింది.

'ఏమండీ ఏమైందండీ అలా వున్నారు' అంది సీత భర్త లోపలికి అడుగు పెట్టగానే. ఎప్పుడూ నవ్వుతూ ఉండే గిరిధర్ ఆరోజు ముభావంగా ఉండేసరికి ఎప్పుడైన తను చేపట్టిన కేసు సక్సెస్ అవక పోతే ఆరోజంతా అదోలా ఉంటారు అదే కారణమై ఉండవచ్చు అనుకుంది సీత.

'ఈ రోజు మన అమ్మాయి పుట్టిన రోజు కదా అని స్పీడ్‌గా కారు డ్రైవ్ చేస్తూ వస్తున్నాను. నా కారు కొంచెము దూరములో వుండగానే ముందు నడుస్తున్న ఒక కుంటి అమ్మాయి కాలు జారిందేమో ప్రక్కకు పడిపోయింది. నేను ఎంత సడన్ బ్రేక్ వేద్దామన్నా కుదరలేదు.

ఇది మీకు తెలుసా!

## కాయగూరలు

రకరకాల కాయగూరలు వాడాలి.

బియ్యానికి వడ్లకి బదులుగా ఒపూట దుంపకూరలు వాడితే హాయి.

రోజూ ఒక ఆకుకూరేనా వాడాలి.

కాయకూరలు తాజావి వాడాలి. వీలైనంతవరకు తరగకుండానూ తరిగేమాటుంటే పెద్ద ముక్కలుగానూ వాడాలి

వంటసోడాగాని, సోడాగాని కూరలకి జతచేయ కూడదు. ఉడికేటప్పుడు కొంచెం ఉప్పు వేస్తే చాలు.

ఎంత తక్కువ వీలైతే అంత తక్కువ నీరు వాడాలి-కూరలు వండేటప్పుడు ఉడికిన తరువాత నీళ్లుపారపోయకుండా, ఏచారుకో సూపు చేయడానికో వాడవచ్చు.

కూరగాయ లెప్పుడూ గట్టిగా మూతపెట్టి కలియ పెట్టకుండా ఉడికించాలి.

—కె. రా.

కారు ఆమె మీదనుంచి వెళ్ళిపోయింది.' తిరిగి ఇలా అన్నాడు: 'నేనే ఆ అమ్మాయిని తీసుకొని హాస్పిటల్‌కి వెళ్ళి తలకి కట్టుకట్టి ఇంజక్షన్ ఇచ్చి వేరే డాక్టర్లకి అప్పచెప్పి వచ్చాను' అని ఎంతో విచారంగా తల చేతులతో పట్టుకొని సోఫాలో కూలబడ్డాడు డాక్టరు గిరిధర్.

'తలకి బాగా గాయాలు తగిలినవా?' అని అడిగింది సీత.

'ఊఁ బ్రతుకుతుందని నేను అనుకోవటంలేద'ని చెప్పాడు భార్యకి.

అనూరాధకి అనుమానం వేసింది ఆ అమ్మాయి విజయ ఏమోనని, వెంటనే 'నాన్నగారు నన్ను హాస్పటల్‌కి తీసుకెళ్తారు? నేను చూస్తాను ఆ అమ్మాయిని' అని అడుగగా,

'అవునండి నేను కూడా వస్తాను మన అమ్మాయి స్నేహితురాలు కూడా కుంటిది. ఆ అమ్మాయిని ఈరోజు తనపుట్టినరోజని మనింటికి పిల్చింది. ఆ అమ్మాయేనని నాకుకూడా అనుమానంగవుంది' అని సీత చెప్పగా ముగ్గురు కలిసి హాస్పిటల్‌కి వెళ్ళేరు కారులో.

డాక్టర్ గిరిధర్ వెంబడి అనురాధ కూడా వార్డు లోపలికి అడుగు పెట్టింది. మంచం మీద విజయ తల కట్టుతో నీర్సంగా పడుకొని వున్నట్లు చూసేసరికి అనురాధకి ఎక్కడలేని దుఃఖము పొంగుకు వచ్చింది. వెంటనే మంచం దగ్గరక వెళ్ళి కూర్చొని 'విజయా' అని పిల్చింది. విజయ మెల్లిగా కళ్ళు తెరిచింది.

గిరిధర్ వేరే డాక్టర్లను ఉద్దేశించి 'ఈ అమ్మాయి తల్లి తండ్రులకు కబురు చేశ్వారా' అని అడుగగా 'ఆ. ఇప్పుడే స్పృహలోకి వచ్చింది. అడ్రసు అడగగా చెప్పింది. కబురు చేసేము. ఈ పాటికి వస్తూ ఉండవచ్చు' అన్నారు లోటి డాక్టర్లు.

విజయ మెల్లిగా కళ్ళు తెరచి అనురాధను చూస్తూ 'నా కిలా దెబ్బలు తగిలేయని ఎలా తెలుసు' అన్నట్లు సైగ చేసి అడిగింది మాట్లాడలేక.

'మా నాన్నగారు చెప్పేరు. మా నాన్నగారి కారు క్రిందే నీవు పడ్డావట' అంత చెప్పలేక చెప్పలేక. ఇక ఏడుపు ఆపుకోలేక అనురాధ గట్టిగా ఏడ్చింది. విజయ మెల్లిగా తన చేతులతో అనురాధ కళ్ళు తుడిచి ప్రక్కనేవున్న కాగితం మీద వేసిన కృష్ణుడు చిత్రము తీసి విజయ అనురాధ చేతిలో పెట్టింది. 'ఇదే నీ పుట్టిన రోజుకి నే నిచ్చే కానుక' అని ఎంతో నీర్సంగా అంది. తను పడిపోయినా కూడా ఆ చిత్రము మాత్రము గట్టిగా పట్టుకొని వదల్లేదు.

అనురాధ అందుకొని చూసింది కృష్ణుడు చిత్రమును. అక్కడక్కడ రక్తం మరకలు ఉన్నాయి. కాని కృష్ణుడు మురళి వాయిస్తూ ఎంతో అందంగా కనిపించేడు. అదే వేరే సమయములో అయితే కృష్ణుడి చిత్రమును చూసి ఎగిరి గంతులు వేసేది కాని ఇప్పుడు అలాగా చెయ్యలేకపోయింది.

విజయ అక్కడున్నవారందరికి ఆఖరి నమస్కారం చేసి; అప్పుడే వచ్చిన తల్లి, అత్తయ్య మామయ్యలను చూసి మెడ ప్రక్కగా వాల్చేసింది. అనురాధ భయపడుతూ తల్లిని కౌగలించుకొని ఏడ్వటము మొదలుపెట్టింది. విజయ తల్లి రుక్మిణి, విజయమీద పడి ఏడుస్తుంటే అక్కడున్న వారందరికి కళ్ళు చెమ్మగిల్లేయి.

ఆ రోజు ఇంటికి వెళ్ళిం తర్వాత కూడా అనురాధ ఒక మూల కూర్చొని కృష్ణుడి చిత్రము చేతిలో పట్టుకొని వెర్రిగా చూస్తూ కూర్చొంది. సీత గిరిధర్ కూడా అలాగే విచారంగా కూర్చొన్నారు. ఆ రోజు ఎంతో సంతోషంగా గడుస్తుందనుకున్నారు. కాని ఇలా జరుగుతుందని ఎవ్వరు అనుకోలేదు. ●

